teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 164 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 11 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## నేడే తొలి విడత పంచాయతీ ఎన్నికలు

### 4,236 గ్రామాల్లో పోలింగ్.. పోలింగ్ కేంద్రాలుగా మారిన స్కూళ్లకు సెలవు




తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): నేడు తెలంగాణలో మొదటి విడత పంచాయితీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. మొదటి విడతలో 4,236 గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకోనున్నారు. దీంతో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు నేడు సెలవు ప్రకటించారు. అయితే ఆయా స్కూళ్లకు బుధవారం కూడా హాలిడే ఇచ్చారు. ఇక ఆ తర్వాత జరిగే 2 విడతల పోలింగ్ నేపథ్యంలో ఈనెల 13,14.. 16, 17 తేదీల్లో పోలింగ్ జరిగే స్కూళ్లకు సెలవులు ఉండనున్నాయి. తొలి విడత పోలింగ్ కేంద్రాల్లో ఈరోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు పోలింగ్ ముగుస్తుండగా అనంతరం ఫలితాల లెక్కింపు ఉంటుంది.




## ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో
# కొనసాగుతున్న సంక్షోభం

### సంక్షోభంపై డీజీసీఏ కీలక నిర్ణయం

### ఆపరేషన్స్ పర్యవేక్షణకు మానిటరింగ్ టీమ్


న్యూ ఢిల్లీ, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): ఇండిగో ఎయిర్‌లైన్స్ సంక్షోభం కొనసాగుతున్న వేళ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇండిగో కార్యాలయాల్లో కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు మొత్తం 8 మంది సభ్యులతో కూడిన మానిటరింగ్ టీమ్‌ను ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా ఇండిగో విమానాలు ఆలస్యం కావడం, రద్దు అవుతున్న సంఘటనలు పెరగడంతో పాటు ప్రయాణికుల ఫిర్యాదులు పెరిగాయి. దీంతో తాజాగా నియమించబడిన మానిటరింగ్ టీమ్ పరిస్థితి పూర్తిగా మామూలు స్థితికి వచ్చే వరకు ఇండిగో ఆపరేషన్స్, సిబ్బంది షెడ్యూలింగ్, విమాన నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించనుంది. ఢిల్లీ, గురుగ్రామ్‌లోని ఇండిగో ప్రధాన కార్యాలయాలతో పాటు మరికొన్ని కీలక కేంద్రాల్లో డీజీసీఏ మానిటరింగ్ టీమ్ ఈ రాత్రి నుంచే తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. పూర్తి పరిశీలనల తర్వాత డీజీసీఏ నివేదిక ఆధారంగా ఇండిగో ఎయిర్‌లైన్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం.




## సీఎం రిలీఫ్ ఫండ్
# పంపిణీలో రికార్డు

- పేదలకు పెరిగిన వైద్యసాయం
- ఏటా సగటున రూ. 850 కోట్లు పంపిణీ
- దళారుల మోసాలకు చెక్
- ఆన్‌లైన్ విధానం, ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరి



## సైబర్ మోసాలపై
# ఆర్బీఐ హెచ్చరిక

### నిరుపయోగ ఖాతాలలో నగదు పొందుటకు ప్రత్యేక విధానం

హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): 10 ఏండ్లు దాటి నిరుపయోగంగా ఉన్న బ్యాంక్ ఖాతా వినియోగదారులు అందులో ఉన్న నగదును తీసుకోవడానికి ఆర్బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) అవకాశం కల్పించింది. ఈ నగదును తీసుకోవడానికి ఆర్బీఐ ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ ఖాతాలకు సంబంధించిన యజమానులు కానీ, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా

మిగతా 6 లో





### యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో ఫెస్టివల్ ఆఫ్ లైట్స్

ప్రపంచవ్యాప్తంగా సంరక్షించాల్సిన సంస్కృతిగా గుర్తింపు

దీపావళికి అరుదైన గౌరవం

.. వివరాలు 2లో




### సుప్రీంకోర్టులో నేడు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ

డేటా డిలీట్ చేశారని ధర్మాసనానికి వెల్లడి

.. వివరాలు 2లో



మాధవరం కృష్ణారావు
### ఫ్రస్టేషన్‌తోనే ఆరోపణలు

జాగృతి అధ్యక్షురాలు కవిత కౌంటర్

ఆధారాలతో వివరణ ఇస్తా: కవిత

.. వివరాలు 2లో

## మీ డబ్బు మీ హక్కు పథకం

### 2,000 కోట్లు తిరిగి అప్పగింత

### దేశ ప్రధాని మోడీ పిలుపు



న్యూ ఢిల్లీ, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): దేశ పౌరులు మరచిపోయిన తమ ఆర్థిక ఆస్తులను తిరిగి పొందేందుకు 2025 అక్టోబర్‌లో ప్రభుత్వం 'మీ డబ్బు, మీ హక్కు' పథకం ప్రారంభించింది. దీని ద్వారా ఇప్పటివరకు దాదాపు రూ. 2,000 కోట్లను అసలైన యజమానులకు తిరిగి అప్పగించినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ప్రతి పౌరుడు చట్టబద్ధంగా తమకు

మిగతా 6 లో



## మెస్సీ-గోట్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు సిద్ధం

- కట్టుదిట్టమైన భద్రతలో ఉప్పల్ స్టేడియం
- పాస్ లేనిదే ఎంట్రీ లేదు
- అభిమానులు సహకరించాలని రాచకొండ సీపీ విజ్ఞప్తి
- సౌత్ ఇండియాలోనే పెద్ద ఈవెంట్

06

## ఓయూ అభివృద్ధికి రూ. 1000 కోట్లు

### కేటాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

### అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడమే నా సంకల్పం

హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గతంలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లారు. ఇందులో భాగంగా ఓయూ అభివృద్ధికి రూ. 1000 కోట్లు కేటాయించి ఉత్తర్వులు జారీ చేశారు. "సర్వం సిద్ధం" పేరుతో ఏర్పాటు చేసిన



మిగతా 6 లో

## ఫ్యాక్టరీలలో తనిఖీలు ఎందుకు చేయడం లేదు?

- సిగాచీ ప్రమాదంపై హైకోర్టు సీరియస్
- అధికారులపై ప్రశ్నల వర్షం
- కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తుకు ఆదేశిస్తామని హెచ్చరిక

06



## హైదరాబాద్ వాసులకు టీజీఎస్ఆర్టీసీ శుభవార్త

- హైదరాబాద్ కనెక్ట్ తో కొత్త కార్యాచరణ
- 373 కొత్త కాలనీలకు బస్సు సౌకర్యం
- డిసెంబర్ నుంచే సేవలు ప్రారంభం




06



## గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఫైర్
- ఎంఓయూల వెనుక ఒప్పందాలు జరిగాయని ఆరోపణ
- పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్

హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): కోట్లు ఖర్చు చేసి గ్లోబస్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ చేశారంటూ మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు, 'విజన్‌లెస్' డాక్యుమెంట్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్ అంటున్న రేవంత్ రెడ్డి

మిగతా 6 లో

# విద్యావంతుడే 'మా' గ్రామ భవిష్యత్తు

## సుదీర్ఘ సమస్యలకు శాశ్వత పరిష్కారం



- నూతన ఆశతో ఇంచించెర్వుపల్లి
- సపావట్ ఇశ్రాకు భారీ మొగ్గు
- యువతపై ఆశ... ఊరి మార్పుపై ధ్యాస : గ్రామస్థులు
- ములుగు జిల్లా ఇంచించెర్వుపల్లిలో సంచలనం
- యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఇశ్రా
- సపావట్ ఇశ్రాకు భారీ మద్దతు
- సాంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఇశ్రా ప్రచారం

వెంకటాపూర్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): ) పట్నంలో స్థిరపడాలనే లక్ష్యం ఉన్న నేటి యువతకు భిన్నంగా, తాను పుట్టిపెరిగిన ఊరి కోసం అన్నీ వదులుకొని గ్రామ సేవకు ముందడుగు వేసిన సర్పంచ్ అభ్యర్థి సపావట్ ఇశ్రాకు ఇంచించెర్వుపల్లి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇశ్రా సర్పంచ్ అభ్యర్థిగా ప్రచార నేపథ్యంలో గ్రామస్థుల హృదయాలను గెలుచుకుని, అధిక మొత్తంలో సానుకూలతను చూరగొన్నాడు. ఆయన ఆలోచన విధానం, పారదర్శక పాలనపై ఇచ్చిన భరోసాపై గ్రామస్థులు గట్టి నమ్మకంతో ఉన్నట్లు ఆ గ్రామంలోని ప్రచార పరిస్థితులు తెలుపుతున్నాయి.

### విద్యావంతుడే మా "సమస్యలకు" పరిష్కారం

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలంలోని ఇంచించెర్వుపల్లి గ్రామంలో గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన సుదీర్ఘ సమస్యలు, వాటి పరిష్కారం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం గ్రామస్థులను నిరాశకు గురిచేశాయి. ఈ నేపథ్యంలో, మాస్టర్ ఆఫ్ కామర్స్ పూర్తి చేసి, ఆరేళ్లుగా ప్రముఖ ప్రైవేట్ విద్యాసంస్థలో లెక్చరర్‌గా పనిచేసిన ఇశ్రా.. సర్పంచ్ బరిలో నిలబడటం గ్రామానికి కొత్త ఆశను చిగురింపజేసింది.





### గ్రామస్థుల "ముక్త కంఠం" మాటల్లో

ఇన్ని రోజులు ఎంతోమంది వచ్చారు. సమస్యలు చెప్పాం. కానీ, ఏనాడూ పరిష్కారం దొరకలేదు. కానీ, ఇశ్రా మంచి చదువుకున్నోడు. లెక్చరర్ ఉద్యోగం అవకాశం వదిలి వచ్చాడంటే ఊరిపై ప్రేమ ఉన్నట్లే. ఏ సమస్య ఎక్కడ మొదలైందో, ఎట్లా పరిష్కారం చేయాలో బాగా తెలుసుకోగలడు. మా మొగ్గు మొత్తం ఈసారి మా యువ విద్యావంతుడికే" అని స్పష్టం చేస్తున్నారు చాలా మంది గ్రామంలో.

### సమస్యల మూలం.. ప్రజలకు నమ్మకం

సాధారణంగా గ్రామీణ రాజకీయాలు అంటే ఆధిపత్య పోరు, వర్గ విభేదాల చుట్టూ తిరుగుతుంటాయి. కానీ, ఇశ్రా తన ప్రచారంలో కేవలం గ్రామ సమస్యల పరిష్కారమే అజెండాగా ముందుకు సాగుతున్నాడు. తాగునీటి ఎద్దడి, రోడ్ల దుస్థితి, నిధుల వినియోగంలో పారదర్శకత వంటి అంశాలపై ఆయన గ్రామస్థులతో చర్చిస్తున్న తీరు, సమస్యకు మూలాన్ని గుర్తించి, సుదీర్ఘ పరిష్కార మార్గాన్ని వివరించడం ప్రజలకు నమ్మకాన్నిస్తోంది.

### సపావట్ ఇశ్రా తీసుకున్న నిర్ణయం

నేటి యువతకు ఒక స్ఫూర్తిదాయకం. కేవలం వ్యక్తిగత ఎదుగుదలకే కాకుండా, తాను పుట్టిపెరిగిన గడ్డ అభివృద్ధికి కృషి చేయాలనే ఆయన ఆశయం, దానిపై గ్రామస్థులు చూపుతున్న సానుకూలత ఇంచించెర్వుపల్లి ఎన్నికలను జిల్లాలోనే అత్యంత ఆసక్తికరమైన పోరుగా మార్చింది. ఈ ఉన్నత విద్యావంతుడి పోరాటం గ్రామ రాజకీయాల్లో నూతన అధ్యాయానికి తెర తీయబోతోందనేది అభ్యర్థి సపావట్ ఇశ్రా చుట్టూ నెలకొన్న తాజా పరిణామాలను బట్టి స్పష్టమవుతోంది.

### జనంలోకి దూసుకుపోతున్న 'నూతన' ప్రచారం

లెక్చరర్ వృత్తిలో ఉండి, ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు మార్గదర్శనం చేసిన అనుభవం ఇశ్రాకు ప్రచారంలో బాగా ఉపయోగపడుతుంది. ఆయన మాట్లాడే తీరు, విషయాన్ని స్పష్టంగా వివరించే విధానం గ్రామస్థులకు కొత్త అనుభూతిని ఇస్తోంది. సంప్రదాయ నాయకుడికి భిన్నంగా, అత్యంత గౌరవంగా, సమస్యల ఆధారంగా ప్రచారం చేస్తూ, గ్రామస్థుల నుంచి విశేష ఆదరణ పొందుతున్నాడు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో రికార్డు

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ సర్కార్ సరికొత్త రికార్డును సృష్టించింది. గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సాయాన్ని మరింత విస్తృతం చేసింది. 2014-2024 మధ్య కాలంలో సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు సాయం అందించగా, గత రెండేళ్లలో సంవత్సరానికి సగటున రూ.850 కోట్లు సహాయం పంపిణీ చేయడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా 3,76,373 మంది లబ్ధిదారులకు రూ.1,685.79 కోట్ల ఆర్థిక సాయం అందజేశారు. అందులో లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా 27,421 కేసులకు గాను రూ.533.69 కోట్లు, రీయింబర్స్‌మెంట్ 3,82,952 కేసులకు గాను రూ.1,152.10 కోట్లను పంపిణీ చేసి సరికొత్త చరిత్ర సృష్టించారు.




**రెండు పద్ధతుల్లో సీఎంఆర్ఎఫ్**

సీఎంఆర్ఎఫ్ రెండు ప్రధాన పద్ధతుల్లో పని చేస్తోంది. అందులో మొదటిది నిర్దిష్ట ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిమ్స్, ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్, ప్రభుత్వ ఈఎన్టీ హాస్పిటల్ వంటి ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు ఇచ్చే ఎల్ఓసీ. ఇందులో చూపిన మొత్తం మేరకు రోగి ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా చికిత్స పొందవచ్చు. రెండోది రీయింబర్స్‌మెంట్ పాలసీ, ఇందులో ఏదైనా ఆసుపత్రిలో (ప్రభుత్వ, ప్రైవేట్) చికిత్స పొంది, బిల్లులు చెల్లించిన తర్వాత, ఖర్చు చేసిన మొత్తంలో కొంత భాగాన్ని తిరిగి చెల్లించవలసిందిగా సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వం దరఖాస్తును పరిశీలించి, ఆమోదించిన మొత్తానికి చెక్ జారీ చేస్తారు.

**దళారుల మోసాలకు చెక్**

ఇటీవల సీఎం రిలీఫ్ ఫండ్‌లో దళారుల మోసాలకు చెక్ పెట్టేందుకు పూర్తిగా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. నిజమైన లబ్ధిదారుల ఆధార్ వెరిఫికేషన్ జరిపి, చెక్‌లపై లబ్ధిదారుని పేరు, బ్యాంక్ అకౌంట్ నంబర్‌ను ప్రింట్ చేస్తున్నారు. దరఖాస్తుదారుడు తప్పనిసరిగా తెలంగాణకు చెందిన వారై ఉండాలని నిబంధన పెట్టారు. లబ్ధిదారుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.60 లక్షలు మించకుండా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారై ఉండాలి.

# మీ డబ్బు "మీ హక్కు" పథకం

మొదటి పేజీ తరువాయి



దక్కాల్సిన ఆస్తులను తిరిగి పొందే లక్ష్యంతో ఈ ఉద్యమం ప్రారంభమైందని ప్రధాని మోడీ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. "మరచిపోయిన ఆర్థిక ఆస్తిని కొత్త అవకాశంగా మార్చుకునే అవకాశం ఇది. 'మీ డబ్బు, మీ హక్కు' ఉద్యమంలో పాల్గొనండి!" అని మోడీ పిలుపునిచ్చారు. దేశంలోని వివిధ ఆర్థిక సంస్థలలో రూ. 78,000 కోట్ల బ్యాంక్ డిపాజిట్లు, రూ. 14,000 కోట్ల బీమా సొమ్ములు, రూ. 3,000 కోట్ల మ్యూచువల్ ఫండ్స్, రూ. 9,000 కోట్ల డివిడెండ్లు సహా పెద్ద మొత్తంలో ప్రజా ధనం క్లెయిమ్ చేయకుండా మిగిలి ఉందని ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ క్లెయిమ్ ప్రక్రియను సరళంగా, పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు కలిసి ప్రత్యేక పోర్టళ్లను (ఆర్బీఐ - ఉద్గం, ఐఆర్డీఏఐ - బీమా భరోసా, సెబీ - మిత్ర, ఎంసీఏ - యిప్ఫా) ఏర్పాటు చేశాయి. పౌరులు తమ నిధులను ట్రాక్ చేసి క్లెయిమ్ చేసుకోవడానికి ఈ పోర్టళ్లు ఉపయోగపడతాయి. గరిష్ట కవరేజ్, అందుబాటు కోసం దేశంలోని 477 జిల్లాల్లో, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో, సహాయక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ప్రధాని తెలిపారు. ఇప్పటివరకు రూ. 2,000 కోట్లను పౌరులకు అందించడంలో ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు, బ్యాంకులు సమన్వయంతో కృషి చేశాయి. ప్రధాని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, వారు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన క్లెయిమ్ చేయని డిపాజిట్లు, పెట్టుబడులు ఏమైనా ఉన్నాయేమో చూసుకోవాలని, తక్షణమే ఈ పోర్టళ్లను ఉపయోగించి తమకు చెందాల్సిన సొమ్మును తిరిగి పొందాలని ఈ సందర్భంగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు రిక్వెస్ట్ చేశారు.

# యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో "ఫెస్టివల్ ఆఫ్ లైట్స్"

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): 'ఫెస్టివల్ ఆఫ్ లైట్స్' దీపావళి పండుగకు అత్యంత అరుదైన గౌరవం లభించింది. తాజాగా, దీపావళిని యునెస్కో సాంస్కృతిక వారసత్వ పండుగగా జీవన వారసత్వం జాబితాలో చేర్చింది. దీపావళిని ప్రపంచవ్యాప్తంగా సంరక్షించాల్సిన, జరుపుకోవాల్సిన సాంస్కృతిక సంపదగా గుర్తిస్తూ బుధవారం సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఇటీవలి కాలంలో భారతదేశ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా లభించిన అత్యంత ముఖ్యమైన గుర్తింపులలో ఇదొకటిగా నిలిచింది. కాగా, దీపావళిని సాంస్కృతిక వారసత్వ పండుగగా యునెస్కో గుర్తించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ నిర్ణయం పట్ల ఆశ్చర్యపోయారని అన్నారు. దీపావళి భారతదేశ సంస్కృతి, విలువలు, నాగరికతకు లోతుగా అనుసంధానించబడిన పండుగ అని అన్నారు. ఈ పరిణామం ప్రకాశం, ధర్మాన్ని సూచిస్తుందని యునెస్కో గుర్తింపు దేశానికి గర్వకారణమైన క్షణమని ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు.

# సుప్రీంకోర్టులో నేడు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ

హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సుప్రీంకోర్టులో నేటికి వాయిదా పడింది. ఈ సందర్భంగా, కేసు దర్యాప్తునకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి ఒక ముఖ్య విషయాన్ని తెలియజేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు దర్యాప్తు సంస్థతో ఏమాత్రం సహకరించడం లేదని, దర్యాప్తు సంస్థతో ఆయన ఆటలాడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, కీలకమైన రుజువులను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రభాకర్ రావు తన ఐక్లౌడ్‌లోని డేటాను డిలీట్ చేశారని కూడా న్యాయస్థానానికి వెల్లడించారు. అయితే, ప్రభాకర్ రావు తరఫు సీనియర్ న్యాయవాది ఆ రోజు అందుబాటులో లేకపోవడంతో, ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణను నేటికి వాయిదా వేసింది. ఈ కీలక కేసులో విచారణ ఈరోజు కూడా కొనసాగనుంది.

# నేడే పోలింగ్.. పోలింగ్‌కు సర్వం సిద్ధం

## ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



దుమ్ముగూడెం, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): దుమ్ముగూడెం మండలంలోని బొజ్జి గుప్ప గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించి పాఠశాల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల నేర్పును సమగ్రంగా పరిశీలించారు. పర్యటనలో కలెక్టర్ తరగతి గదులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా స్థాయి, హాజరు, పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కిషన్ షెడ్ ఆవరణలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించి వాటి పరిరక్షణ మరియు సంరక్షణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు స్వయంగా నిర్వహిస్తున్న ఈ చర్య పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిన్నారుల్లో మంచి అలవాట్లను పెంపొందిస్తుందన్నారు. పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనం, పర్యావరణ శుభ్రత పట్ల ఉపాధ్యాయులు చూపుతున్న శ్రద్ధను ఆయన అభినందించారు. అలాగే కలెక్టర్ విద్యార్థుల రీడింగ్ మరియు రైటింగ్ స్కిల్స్‌ను ప్రత్యేకంగా పరీక్షించి, వారు చదివే స్థాయి, అక్షరాల గుర్తింపు, వాక్య నిర్మాణం వంటి అంశాల్లో వారి సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు పఠనంలో మరింత నైపుణ్యం సాధించేలా తరగతి గదుల్లో రోజువారీ రీడింగ్ యాక్టివిటీలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు రాయడం%–%చదవడం నైపుణ్యాలతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకునేలా పాఠశాలలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. క్రీడలు మరియు ఆటలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి అత్యంత కీలకం అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించే భాగంగా వారికి నోట్‌బుక్స్, పెన్నులను అందజేసి, క్రమం తప్పకుండా చదువులో ముందుకు సాగాలని ప్రోత్సాహించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, ప్రతిరోజూ పాఠశాలకు హాజరై పాఠాలు నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ బుజ్జి గొప్ప గ్రామంలో గత సంవత్సరం ఏరు ఫెస్టివల్ లో భాగంగా చేపట్టిన విధంగానే గిరిజన సాంప్రదాయాలు ఆదివాసీల ఆవాసాలు, ఆహార అలవాట్లను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాట్లు చేయాలని దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు వసంతరావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన సర్పంచ్ ఉప సర్పంచ్లలకు సన్మానం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం జై సేవాలాల్ ఊరు తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇస్లావత్ మంజుల రవి, ఉప సర్పంచ్ గా అజ్మీరా దేవా లాల్ నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇరువురిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.%ఎ%వారు మాట్లాడుతూ ఏకగ్రీవం కావడానికి కృషి చేసిన తండా వాసులను అభినందించారు. తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అన్ని ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వారి కేటాయించిన గుర్తులపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.%ఎ%రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని గ్రామాల్లో చేయి తిరిగే వారిని సర్పంచులుగా ఎన్నుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. తను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో అండగా ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి దోహదపడాలని తెలిపారు.

## స్లాట్ బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు సదరం క్యాంపుకు హాజరుకావాలి

జనగాం, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): జనగాం జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవలో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 12వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం 12,15,16,18,19,22వ తేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం,మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్ లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి 166ఉండగా, రెన్యూవల్70 ఉన్నాయని మొత్తంగా 236 మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్ కు మీ సేవ లో రూ.35 లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్ లో 40 శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్ కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదు తో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు

## పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





హనుమకొండ జిల్లా, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లాలో గురువారం జరగనున్న మొదటి విడత ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కమలాపూర్ లోని మోడల్ స్కూల్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు, పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయా ఎంతమంది పోలింగ్ సిబ్బంది హాజరయ్యారని, ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని, ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు ఎన్ని వాహనాలను ఏర్పాటు చేశారని, ఎన్నికల సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన భోజన సదుపాయాల గురించి కలెక్టర్ పరిశీలించి వివరాలను ఎంపీడీవోలు వీరేశం, బాబులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లను, హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది కేటాయింపు, పోలింగ్ సామగ్రి పంపిణీని కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల వారీగా రూట్స్ అలాట్ చేసి జోనల్ రూట్ ఆఫీసర్లు సమన్వయంతో ఎన్నికల సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బందికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రారంభమవుతుందని, అందుకు సిబ్బంది ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అధికారులు చేసిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియా సంప్రదించగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుందని తెలిపారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఎన్నికల కౌంటింగ్ మధ్యాహ్నం రెండు గంటలకు మొదలవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు ఎన్నికల సిబ్బందికి శిక్షణను ఇచ్చామని తెలిపారు. గ్రామాలలో 90 శాతం ఓటర్లకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని, మిగతా పది శాతం ఇండ్లు షిఫ్ట్ అయిన వారు, చనిపోయిన వారు ఉన్నారని పేర్కొన్నారు. ఓటర్లకు ఓటు హక్కు పై అవగాహన కల్పించామని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో గత గ్రామపంచాయతీ ఎన్నికలలో 85% ఓటింగ్ జరిగిందని, ఈ ఎన్నికలలో అంతకుమించి ఓటింగ్ శాతం పెరుగనుందన్నారు. జిల్లాలో ఓటర్లు తమ ఓటును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా స్వయంగా వేస్తామని ముందుకు వస్తున్నారని, ఇది మంచి పరిణామమని అన్నారు. గ్రామాలలో ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత మూడు మండలాలైన భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో 69 గ్రామపంచాయతీల గాను ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని, 64 గ్రామపంచాయతీలకు, 153 వార్డులు ఏకగ్రీవం కాగా 505 వార్డులకు గురువారం పోలింగ్ జరగనుందని తెలిపారు. ఎక్కువమంది ఓటర్లు ఉన్న పెద్ద గ్రామపంచాయతీలో పోలింగ్, కౌంటింగ్ నిర్వహణలో ఆలస్యం లేకుండా పోలింగ్ ముగిసిన తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించాలని ఎన్నికల సిబ్బందికి తెలియజేశామన్నారు. 69 గ్రామ పంచాయతీలలో 14 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రవి, భీమదేవరపల్లి, కమలాపూర్ తహసిల్దార్లు రాజేష్, సురేష్ కుమార్, ప్రత్యేకాధికారులు అనసూయ, నరసింహస్వామి, జోనల్, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## విస్తృత పర్యటన చేపట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### ఆసుపత్రి సేవలు, ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



చర్ల, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి బుధవారం చర్ల మండలంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు మరియు గ్రామీణ మహిళా ఉత్పాదక యూనిట్ల పనితీరుపై సమగ్ర సమీక్ష చేస్తూ పలు కీలక సూచనలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా ముందుగా చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి వార్డు, ఎమర్జెన్సీ, గైనకాలజీ, పీడియాట్రిక్, లేబర్ రూమ్, ల్యాబ్, ఫార్మసీ, మొత్తం మౌలిక సదుపాయాలను సవివరంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, పరికరాల పనితీరు, పరిశుభ్రత, వైద్య సిబ్బంది హాజరు, రికార్డు లు పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కొన్ని చోట్ల ఉన్న చిన్నచిన్న లీకేజీలు, మరమ్మత్తులు, గుర్తించిన కలెక్టర్ తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, అభివృద్ధి పనులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని వైద్య అధికారిని ఆదేశించారు. గర్భిణీలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. తరువాత కలెక్టర్ చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని ప్రతి కౌంటర్‌ను, పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న సామాగ్రి పంపిణీ విధానాన్ని, చెక్‌లిస్ట్ ప్రకారం జరుగుతున్న ప్రక్రియలను సవివరంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, సీల్‌లు, స్టాంపులు, ఫారమ్‌లు తదితర ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, భద్రతా సిబ్బంది హాజరు, డబుల్-లాక్ సిస్టమ్‌ను పరిశీలించి ఎటువంటి భద్రతా లోపాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన సహకారం తక్షణమే అందించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన త్రాగునీరు, విశ్రాంతి గదులు, భోజన సదుపాయాలను కూడా పరిశీలించి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందితో కలిసి భోజనం చేశారు. తరువాత కలెక్టర్ సుబ్బంపేట గ్రామంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన మౌలిక వసతులు, వికలాంగులకు ఏర్పాటు చేసిన ర్యాంపులు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, వెబ్‌కాస్టింగ్ కోసం అమర్చిన వీడియో కెమెరాల పనితీరును సమీక్షించారు. పోలింగ్ రోజున ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు పూర్తిస్థాయిలో అమలులో ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆర్.కొత్తగూడెంలోని శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లయబిలిటీ యూనిట్‌ను సందర్శించి మహిళలు తయారు చేస్తున్న ఇప్పపువ్వు లడ్డు, బర్ఫీ, చాక్లెట్, టీ పొడి, నల్లేరు పచ్చడి తదితర ఉత్పత్తులను పరిశీలించారు. ఇప్పపువ్వు సేకరణ విధానం, నాణ్యత, నిల్వ విధానాలు, మార్కెటింగ్ అవకాశాలపై సభ్యులతో చర్చించారు. ఇప్ప చెట్ల లెక్కింపు చేపట్టాలని సూచిస్తూ, పండ్లు నేలపై పడకుండా నెమ్మదిగా సేకరించేందుకు అవసరమైన నెట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పపువ్వు ఎండబెట్టేందుకు సోలార్ డ్రైయర్లు అవసరం ఉందని సభ్యులు కోరగా, వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్, డాక్టర్ కాంత్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రావణి, చర్ల ఎంపీడీవో, శ్రీ ముత్యాలమ్మ జాయింట్ లైబిలిటీ యూనిట్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విభాగాలవారీగా సమీక్ష సమావేశం



జనగాం, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): జనగాం మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఈ రోజు విభాగాలవారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పరిపాలన, పన్నుల వసూళ్లు, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ పనులు, ప్రజా సేవల అందుబాటు, పట్టణాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాలను ఆయన విపులంగా పరిశీలిస్తూ సంబంధిత అధికారులను ప్రత్యక్షంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మున్సిపల్ శాఖ సమన్వయంతో, బాధ్యతతో, సమయపాలనతో పనిచేయాలని ప్రతి విభాగం పనితీరు స్పష్టమైన ప్రమాణాలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే పెండింగ్ పనులు, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులు, క్షేత్ర స్థాయి పర్యవేక్షణ, శుభ్రతా కార్యక్రమాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష కార్యక్రమంలో జనగాం మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ సిబ్బంది వివిధ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ఊరును ఆగం చేసుకోవద్దు ఓటుతో బాగుచేసుకోవాలి

**మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది**

**గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి**



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, గ్రామ అభివృద్ధి కోసం పని చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఐనవోలు మరియు ధర్మసాగర్ మండలాలలోని గర్నేపల్లి, వెంకటాపూర్, మల్లక్ పల్లి, ధర్మాపురం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు. మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని, మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఐనవోలు మండలంలోని గర్నేపల్లి, వెంకటాపూర్ గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాదని అందుకు మీరు చేయాల్సింది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గబ్బేట రాజును భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. గర్నేపల్లి గ్రామంలో 25లక్షల సిసి రోడ్లు మంజూరు చేస్తానని అన్నారు. వెంకటాపూర్ గ్రామానికి రెండో విడతలో 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మారపల్లి సురేష్ ను గెలిపిస్తే 3నెలల్లో కోటి రూపాయల అభివృద్ధి పనులకు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ధర్మసాగర్ మండలంలోని మల్లక్ పల్లి, ధర్మాపురం గ్రామాలకు కాలువ పనులు పూర్తి చేసి గోదావరి జలాలతో చెరువులు నింపి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎవరి మాయ మాటలు నమ్మవద్దని వాళ్ళ మాటలు నమ్మి ఊరుని ఆగం చేసుకోవద్దని, పని చేసే వారికి ఓటు వేసి ఊరును బాగుచేసుకోవాలని సూచించారు. మల్లక్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గిన్నారపు లత ను గెలిపిస్తే రెండో విడతలో 40ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని, గ్రామానికి కావాల్సిన సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు మంజూరు చేస్తానని అలాగే ధర్మపురంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునిగాల మమతను గెలిపిస్తే 30ఇందిరమ్మ ఇల్లు, 30లక్షల సిసి రోడ్లకు మంజూరు ఇస్తానని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





వరంగల్ జిల్లా, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను

జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీమతి బాలమాయాదేవి తో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి బుధవారం సందర్శించారు. వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వర్ధన్నపేట మండల పరిషత్ కార్యాలయం, రాయపర్తి జెడ్పీహెచ్ఎస్ లో, పర్వతగిరి తెలంగాణ మోడల్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటుచేసిన గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు పరిశీలించారు. ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, నోడల్ అధికారులు సురేఖ, రవీశంకర్, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, స్థానిక అధికారులు ఉన్నారు.

# సాధారణ పరిశీలకులు, కలెక్టర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



వరంగల్ జిల్లా, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదల సమక్షంలో బుధవారం రాండమైజేషన్ నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది విధుల కేటాయింపులో రెండవ విడతలో 3వ ర్యాండమైజేషన్, మూడవ విడతలో 2వ ర్యాండమైజేషన్, మైక్రో అబ్జర్వర్ల రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని ఎంపిక చేయడమైనదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నియమావళి ననుసరించి ఎన్నికల పి ఓ., ఓ.పీ.ఓ లు, మైక్రో అబ్జర్వర్ ల ర్యాండమైజేషన్ జరిగింది. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలోని రెండవ విడతలో దుగ్గొండి,గీసుకొండ, నల్లబెల్లి,సంగెం, మూడవ విడతలో ఖానాపూర్, చెన్నారావు పేట, నర్సంపేట, నెక్కొండ మండలాల వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను, మైక్రో అబ్జర్వర్ లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.

స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. జిల్లాలోని మొదటి విడత లో గల 85 గ్రామ పంచాయతీలు 731 వార్డు స్థానాలకు, మరియు రెండవ విడత 114 గ్రామ పంచాయతిలు, 984 వార్డులకు గాను ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, పి.ఓ.,లను ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో రెండవ విడతలో 2658, మూడవ విడతలో 2377 మంది అలాగే మొదటి విడతలో 30 ,రెండవ విడతలో 42, మూడవ విడతలో 28 మంది మైగ్రో అబ్జర్వర్ల ను మరియు పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో డిసిఓ నీరజ, డీపీఓ కల్పన, లీఫ్ బ్యాంక్ మేనేజర్ రాజు, డీఈవో రంగయ్య నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు



సూర్యాపేట, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట పట్టణంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో ప్రముఖ న్యాయవాది డపుకు మల్లయ్య కుమారుని వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలి



సూర్యాపేట, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి రామరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేకల దయాకర్ ని కాంగ్రెస్ శ్రేణులంతా అహర్నిశలు పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలి, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు, డీసీసీ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్ ప్రచారం

**అభ్యర్థి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తాం**





వెంకటాపూర్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి.అనసూయ (సీతక్క) ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ సూచనలమేరకు నర్సాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చక్రపు.శ్రీనివాస్ గెలుపుకై, గ్రామకమిటీ అధ్యక్షులు బొచ్చు.అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఏర్పాటుచేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ములుగు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం. సుమన్ రెడ్డి విచ్చేసారు. వారితోపాటు, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ అధికారపార్టీ బలపరచిన అభ్యర్థి చక్రపు.శ్రీనివాస్ కత్తెర గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో విజయం అందించాలి. అధికార పార్టీలో ఉన్న అభ్యర్థి గెలిస్తేనే, గ్రామం అభివృద్ధి సాధ్యం అవుతుందని, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవచ్చు, మంత్రితో అందుబాటులో ప్రతి ఒక్క ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న పథకాలను అందజేయండంలో ముఖ్యపాత్ర వహిస్తారని, 6 గ్యారెంటీలను అందరికీ అందేవిధంగా కృషి చేస్తానని శ్రీనివాస్ కూడా వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా సోదరీమణులు, అనుబంధసంఘాల నాయకులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంగా జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే (5) మండల కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. మహబూబాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఇనుగుర్తి, కేసముద్రం, గూడూరు, మహబూబాబాద్, నెల్లికుదురు,(ఐదు) మండలాల పరిధిలో ప్రత్యేక అధికారులు సంబంధిత ఎన్నికల సిబ్బంది మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.

## పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాల పరిశీలన



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మొగుళ్లపల్లి, గణపురం మండలాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తయ్యేలా ప్రతి దశలో నిబంధనలు పాటించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న మెటీరియల్‌ను పూర్తిగా సక్రమంగా అందించాలని, సిబ్బంది మెటీరియల్ పరిశీలించాలని తెలిపారు. మెటీరియల్ పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, పోలింగ్ రోజు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా ఎన్నికలు జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు, ఎంపీడివోలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్




భూపాలపల్లి, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): బుధవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బొమ్మపూర్, సురారం, మహదేవ్‌పూర్ మరియు కాళేశ్వరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్శనలో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను వేగవంతం చేయాలని సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలను ఆదేశించారు. రైతులు తీసుకువస్తున్న ధాన్యం తేమ శాతం రోజువారీగా నిర్ధారించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను తప్పనిసరిగా 24 గంటలలోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మాయిశ్చర్ అప్‌డేషన్ రిజిస్టర్ మరియు డైలీ ప్రొక్యూర్మెంట్ అప్‌డేషన్ రిజిస్టర్లను పరిశీలించి, రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత మరియు సమయానుకూల సంరక్షణకు సంబంధించి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీతో విజయాన్ని వరించాలి

### కార్యకర్తలకు పిలుపు



మరిపెడ, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): మరిపెడ మండలంలోని. ఉల్లపెల్లి భూక్య తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు అండగా నిలిచి అన్ని రంగాలలో పురోగతిని సాధిస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి, పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీతో విజయాన్ని వరించాలంటూ పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడూ ముందుంటారని, గ్రామ అభ్యున్నతికి తాము శ్రమిస్తూనే ఉంటామని డాక్టర్ రామచంద్రనాయక్ హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం రేగొండ, కొత్తపల్లి గోరి మండలాలలలోని జిల్లా పరిషత్ పాఠశాలలలో

సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసిప్షన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రేగొండ, గణపురం, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లోని 55701 మంది పురుషులు, 58304 మంది.మహిళలు, ఇతరులు 2 మొత్తం 114007 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, మధ్యాహ్నం 1 గంట వరకు పూర్తి చేసి, 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలని సూచించారు. లెక్కింపు. పూర్తి తదుపరి పరిశీలకుల అనుమతి తరువాత విజేతలకు ప్రకటించాలని తెలిపారుఎం పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిఓలు, ఓపివోలతో ముకాముఖీ అయిన కలెక్టర్ పోలింగ్ మెటీరియల్ పరిశీలించారా, అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉండాలని తెలిపారు. మొదటివిడత ఎన్నికలు నిర్వహణలో 35 మంది సూక్ష్మ పరిశీలకులు, 38 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 20 క్రిటికల్, సెన్సిటివ్ కేంద్రాలలో పటిష్టమైన బందోబస్తు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ప్రత్యేక అధికారి సునీల్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శ్వేత, కొత్తపల్లిగోరి తహసిల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్ ఎంఈఓ రాజు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరిని గెలిపిద్దాం

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి



"గోవిందరావుపేట, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్):లి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనమేరకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి మండల కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరిని అధిక మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుదాం అని అన్నారు. ఈ సందర్భంగా చింత క్రాంతి మాట్లాడుతూ 10 సంవత్సరాలు గద్దెనెక్కి కూర్చున్న నాయకులకు గ్రామల అభివృధి కనిపించలేదు కానీ స్థానిక సంస్థల ఎన్నికలు రాగానే ఎక్కడ లేనివిధంగా గ్రామలమీద ప్రేమ పుట్టుకొస్తుంది అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు,సన్నబియ్యం, మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ...

. గెలవగానే పెద్ద సారు లాగే ఫాంహౌస్ కో, పట్టణానికో వెళ్ళే వారిని కాదు మన గ్రామ అభివృద్ధికి,మన గ్రామ సమస్యల మీద పోరాడే వారిని గెలిపించుకోవాలి, మంత్రిగా మన సీతక్క ఉన్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామాలకు నిధులు అంది అభివృధి కార్యక్రమాలు జరుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ,యూత్ కాంగ్రెస్ నాయకులు గుండె రమేష్,శ్రావణ్, రేగుల అరవింద్,గణేష్,మణి చందు, అంబాల ప్రవీణ్,అంబాల మురళి,గాజుల కిరణ్, భారత్ మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.

1) ఓటర్ కార్డు
2) ఆధార్ కార్డు
3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు
4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్
5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
6) డ్రైవింగ్ లైసెన్స్
7) పాన్ కార్డ్
8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు
9) ఇండియన్ పాస్పోర్ట్
10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్
11) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు
12) ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు



13) దివ్యాంగుల గుర్తింపు కార్డు
14) పట్టాదార్ పాస్ పుస్తకం
15) రేషన్ కార్డు
16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం
17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్
18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు

పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# గోనెల శరత్ ను మెజారిటీతో గెలిపించాలి





### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికూడ, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): నడికూడ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గోనెల శరత్ బ్యాట్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నడికుడ గ్రామంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సాధ్యం కానీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని అన్నారు. ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమయ్యాయని నిలదీయాలన్నారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెస్సీ-గోట్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు సిద్ధం



హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 13న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనున్న మెస్సీ- గోట్ ఫుట్ బాల్ మ్యాచ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మ్యాచ్ కి దేశం నలుమూలల నుంచి అభిమానులు వచ్చే అవకాశం ఉన్న క్రమంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు హైదరాబాద్ పోలీసులు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మ్యాచ్ కోసం భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు రాచకొండ సీపీ సుధీర్ బాబు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ ఈ మ్యాచ్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు సీపీ సుధీర్ బాబు. ఈ మ్యాచ్ కు పాస్ లేకుంటే ఎంట్రీ లేదని స్పష్టం చేశారు.

ఈ మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియం దగ్గర రద్దీ ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు అభిమానులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు సుధీర్ బాబు. టికెట్, పాసులు ఉన్న వారు మాత్రమే స్టేడియం వద్దకు రావాలని, వారికి మాత్రమే అనుమతి ఉంటుందని మిగతా వారికి ఎట్టి పరిస్థితి లో అనుమతి ఉండదని స్పష్టం చేశారు సుధీర్ బాబు. ఈ నెల 13న జరుగుతున్న ఈ మ్యాచ్ కు అత్యంత కట్టుదిట్టమైన, భారీ బందో బస్తును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు సుధీర్ బాబు. ఇదిలా ఉండగా డిసెంబర్ 13న సాయంత్రం 4 గంటలకు మెస్సీ హైదరాబాద్ చేరుకుంటాడని ఆయన చీఫ్ అడ్వైజర్ పార్వతీ రెడ్డి తెలిపారు. టూర్ కు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాజకీయ, సినీ ప్రముఖులతో పాటు ఎంతో మంది ప్రజలు మెస్సీ మ్యాచ్ చూసేందుకు వస్తారని తెలిపారు. మెస్సీ రాకతో ఫుట్ బాల్ కు తెలంగాణ రాష్ట్రంలో మరింత ఆదరణ పెరుగుతుందని, క్రీడాకారులు కూడా పెరుగుతారని తెలిపారు.

**మెస్సీ షెడ్యూల్:**

- డిసెంబర్ 13న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ కు మెస్సీ
- హైదరాబాద్ చేరుకున్నాక ఒక హోటల్లో విశ్రాంతి
- సాయంత్రం 7 గంటలకు ఉప్పల్ స్టేడియానికి చేరుకుంటాడు.
- స్టేడియంలో 15 నిమిషాలు రెండు టీములు పోటీ పడతాయి.
- మ్యాచ్ చివరి 5 నిమిషాలలో మాత్రమే మెస్సీ, సీఎం రేవంత్ టీమ్ తో కలుస్తారు
- మ్యాచ్ తర్వాత చివరగా స్కూల్ పిల్లలతో మెస్సీ ఇంటరాక్షన్ ఉంటుంది.
- తర్వాత పరేడ్ ఉంటుంది, ఆ తర్వాత మెస్సీకి సన్మానం ఉంటుంది.
- ఉప్పల్ స్టేడియంలో మొత్తం గంట 40 నిమిషాల పాటు మెస్సీ గడుపుతారు.
- సౌత్ ఇండియాలోనే పెద్ద ఈవెంట్
- ఉప్పల్ స్టేడియం లో మెస్సీ టూర్ పూర్తయ్యాక అదే రోజు హైద్రాబాద్ నుండి వెళ్ళిపోతారు.

## ఓయూ అభివృద్ధికి రూ. 1000 కోట్లు

మొదటి పేజీ తరువాయి


సభలో ఆయన ప్రసంగించనున్నారు. వర్సిటీ అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను విద్యార్థులు, అధ్యాపకుల సూచనలతో అధికారులు ఇప్పటికే సిద్ధం చేసిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం 1 తర్వాత ఓయూలోని ఆర్ట్స్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చి దిద్దాలన్నదే తన సంకల్పమని, అణిచివేతకు గురైనప్పుడు పోరాటం పుడుతుందని అన్నారు. దండకారణ్యంలో పుట్టిన కొమురం భీం చదువుకోలేదు. ఆనాడు ఆధిపత్యం చెలాయించిన వారిపై కొమురం భీం ఉద్యమాన్ని రగిలించారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ఆరు దశాబ్దాలు ఎదురు చూశామని, ఓయూలోనే తొలి దశ ఉద్యమం పుట్టిందని, ఆ ఉద్యమం ఫలించకపోవడంతో విద్యార్థులు అటవి బాట పట్టారని, బడికి వెళ్లని అందెశ్రీ తెలంగాణ ఉద్యమ గేయాన్ని రచించారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తాను యూనివర్సిటీకి వచ్చే ముందు ఓయూలో మంత్రులు, సీఎంలను అడ్డుకునే చరిత్ర ఉంది. మీరు ఎందుకు వెళ్తున్నారని తనను అడిగారు. తాను చాలా ధైర్యం చేస్తున్నానని కొందరు అన్నారు. నాది ధైర్యం కాదు, అభిమానం. నా తమ్ముళ్లు ఉన్న యూనివర్సిటీకి వెళ్లేందుకు ధైర్యం అవసరమా గుండెల నిండా అభిమానంతో భవిష్యత్ ప్రణాళిక కోసం ఇక్కడికి వచ్చాను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. అలాగే ప్రభుత్వ బడిలో చదివిన తనరకు పేదలకు ఏం కావాలో తెలుసని, తెలంగాణ వచ్చాక విద్యార్థులేవరూ ఫామ్ హౌస్‌లు, ఆస్తులు ఆడగలేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే విద్యార్థులు ఆశించారు కానీ ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపడానికి కొందరు కుట్రలు చేశారని, అందుకు విద్యార్థులు ప్రజా పాననను తెచ్చుకున్నారని సీఎం స్పష్టం చేశారు. తనను ఆర్ట్స్ కాలేజీ దగ్గరకు వెళ్లానని ఒకాయన సవాల్ చేశారని, ఆయన లాగా తాను దొంగను కాదని, తనకు ఫామ్ హౌస్ లు లేవని, ప్రజలు గుండెల్లో పెట్టుకుని నిండు మనసుతో ఆశీర్వదిస్తూ సీఎంగా వచ్చానని, ఇంతకంటే గొప్ప అవకాశం ఎవరికైనా వస్తుందా అని ఈ సందర్భంగా సీఎం ప్రశ్నించారు. అలాగే కుల గణన ద్వారా వందేళ్ల సమస్యకు పరిష్కారం చూపామని, అభివృద్ధి అంటె అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, సామాజిక సమస్యలకు పరిష్కారం, సంక్షేమం ద్వారా అభివృద్ధి సాధ్యం అవుతుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు, దేశంలో విద్య అందుబాటులో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్య కొరత ఉందని ఓయూ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపించడంపై ప్రధానంగా దృష్టి సారించామని చెప్పుకొచ్చారు. మనకు ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులకు కొదవలేదు, కానీ వారిలో సరైన నైపుణ్యం ఉండటం లేదని, ఇంజినీరింగ్ విద్యార్థులకు సర్టిఫికెట్ మాత్రమే ఉంటుంది, నైపుణ్యం ఉండట్లేదని, అలాంటి పరిస్థితులను మార్చేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్ వాసులకు టీజీఎస్ఆర్టీసీ శుభవార్త

హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాలు, కొత్త కాలనీల వాసులకు టీజీఎస్ఆర్టీసీ తీపి కబురు చెప్పింది. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్టీసీ సేవలు అందించేలా 'హైదరాబాద్ కనెక్ట్' పేరుతో సరికొత్త కార్యాచరణను ప్రకటించింది. 373 కొత్త కాలనీలకు బస్సు సౌకర్యం కల్పించనున్నట్టు బుధవారం ఆర్టీసీ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ డిసెంబర్ నెల నుంచే ఈ బస్సులు రోడ్డెక్కనున్నాయని స్పష్టం చేసింది. ఇటీవల సంస్థ ఎండీ వై.నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. నగర శివారుల్లోని 30 సర్కిళ్లు, 150 వార్డుల పరిధిలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల రవాణా అవసరాలను గుర్తించారని తెలిపింది.


ముఖ్యంగా ఉద్యోగులు, సాఫ్ట్ వేర్ ఎంప్లాయిస్ సౌకర్యార్థం హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఉప్పల్, తదితర ఎంప్లాయిమెంట్ హబ్స్ కాలనీల నుంచి నేరుగా బస్సులను నడపనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కనెక్ట్ కార్యక్రమాన్ని మూడు దశల్లో సేవలు అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు చెప్పారు. మొత్తం 373 కాలనీలకు గాను హైదరాబాద్ రీజియన్ లోని 243, సికింద్రాబాద్ రీజియన్‌లో 130 కాలనీలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

## ఫ్యాక్టరీలలో తనిఖీలు ఎందుకు చేయడం లేదు?



హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): సిగాచీ ప్రమాదంపై విచారణలో అధికారులపై హైకోర్టు సీరియస్ అయింది. ఘటనపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలని కోరుతూ రిటైర్డ్ సైంటిస్ట్ కలపల బాబూరావు దాఖలు చేసిన పిల్ పై విచారణ జరిగింది. ఈ సందర్భంగా రెడ్ జోన్ ఫ్యాక్టరీలలో ఎందుకు తనిఖీలు చేయడం లేదని హైకోర్టు అధికారులను ప్రశ్నించింది. రెడ్ జోన్ లో ఉన్న పరిశ్రమలు తప్పనిసరిగా అమలు చేయల్సిన చట్టాల గురించి ప్రశ్నల వర్షం కురిపించింది. కార్మిక, ప్రావిడెంట్ ఫండ్ శాఖలు ఏం చేస్తున్నాయని అడిగింది. హైకోర్టు వేసిన ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్, అధికారులు మౌనంగా ఉండిపోయారు. సిగాచీ రెడ్ కేటగిరీ పరిధిలో ఉన్న పరిశ్రమల కాబట్టి 12శాఖల అధికారులు నిర్ణీత వ్యవధిలో తనిఖీ చేయాల్సి ఉందని అది జరిగిందా అని ప్రశ్నించింది. దీనికి అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు సంసిద్ధంగా లేరు మీపై ఒత్తిళ్లు ఉన్నాయా ఉంటే మీకంటే ఉన్నతాధికారులతో దర్యాప్తునకు ఆదేశిస్తామని స్పష్టం చేసింది. లేదంటే కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తునకు ఆదేశించాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రైవేటు పరిశ్రమల యాజమాన్యాల బలం రోజురోజుకు పెరిగిపోతుందని, కాంట్రాక్టు కార్మికుల గొంతు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేసింది. నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప మిగితారికి గుణపాఠం రాదు అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.

## మాధవరం కృష్ణారావు ఫ్రస్టేషన్‌తోనే ఆరోపణలు




హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తనను ఉద్దేశించి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కౌంటర్ ఇచ్చారు. కృష్ణారావు నన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ఆయన ఫ్రస్టేషన్‌ను బయట పెడుతోందన్నారు. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు రెండు మూడు రోజుల్లో మీడియా సమక్షంలోనే ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. బుధవారం బోయినపల్లిలో జాగృతి జనం బాట కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కృష్ణారావు ఆయన మాటలన్నీ ప్రజలు గమనిస్తున్నారని ఆయన మాటలకు ఫీలయ్యేది లేదన్నారు. కూకట్‌పల్లి 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే నేను చెప్పాననని రాష్ట్రంలో పాలక పక్షం, ప్రతిపక్షం పనిచేయడం లేదని జనం గళంగా జాగృతి పనిచేస్తోందన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని ఇవ్వాళ మనం కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను పరిశీలించామన్నారు. టాప్‌టెన్ విద్యార్థులకు మా తరఫున స్కాలర్‌షిప్‌లు సైతం ఇస్తామన్నారు. ఏ జిల్లాకు వెళ్లిన ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందని ప్రజల సమస్యలను వీలైనంతగా మేము పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వంలో నన్ను నిజామాబాద్‌కే పరిమితం చేశారని అందువల్ల అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది. ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నానన్నారు. మేము చేయగలిగేవి చేస్తాం. మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని స్కూల్స్, హాస్పిటల్స్ లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నాం. మా వరకు చేయగలిగేది మేము ఒక సంస్థగా చేస్తామన్నారు.

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

### పెట్టుబడుల వెల్లువపై టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలు



హైదరాబాద్, డిసెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్ అయిందని ఈ సమ్మింట్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూసి హరీశ్‌రావుకు గుబులు పట్టుకుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయని ప్రశ్నించారు. ఇవాళ సీఎల్పీలో మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి పాలన మా రెండేళ్ల పాలనపై చర్చకు మేం సిద్ధంగా ఉన్నామన్నారు. గ్లోబల్ సమ్మిట్ వల్ల దేశ విదేశీ పెట్టుబడులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి విజన్, దూరదృష్టికి గ్లోబల్ సమ్మిట్ నిదర్శనం అన్నారు.

**నెలాఖరులోపు కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులు:**

నెలాఖరులోపు కార్పొరేషన్ ఛైర్మన్లు, బోర్డు పదవులు భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. నూతన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, ప్రచార కమిటీలు వస్తాయన్నారు. నిజామాబాద్ ఎమ్మెల్యేగా తాన పోటీ హై కమాండ్ నిర్ణయం అన్నారు. ప్రస్తుతం ఉన్న పీసీసీ పదవిలో సంతృప్తిగా ఉన్నట్టు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పార్టీ కోసం స్థలం కేటాయిస్తామన్నారు. ఉద్యోగులపై హరీశ్ రావు స్పష్టమైన నిర్ణయం వెల్లడించాలని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసం పాలైందన్నారు. తెలంగాణ భవిష్యత్‌కు గ్లోబల్ సమ్మిట్ సరికొత్త దశ అన్నారు. లావాదేవీల్లో తేడాల వల్లే కవిత విమర్శలు చేస్తున్నారని కవిత కారణంగా బీఆర్ఎస్ నేతల లూటీలు బయటకు వస్తున్నాయన్నారు. కవిత లూటీ వ్యాఖ్యలపై సీఎం విచారణ జరపాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కంటే ప్రజాపాలనలో నాలుగింతలు అభివృద్ధి, సంక్షేమం జరుగుతున్నదన్నారు. గ్లోబల్ సమ్మిట్‌కి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే విషెస్ తెలిపారని చెప్పారు. ఫోర్త్ సిటీ చారిత్రాత్మకం అని అన్ని రంగాల పరంగా హబ్ ఫ్యూచర్ సిటీ అన్నారు. దేశం చూపు తెలంగాణ వైపు మళ్లిందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా సుపరిపాలన అందిస్తున్నామని మెట్రో ఫేజ్ తో పాటు మూసీ సుందరీకరణ చేపడుతామన్నారు. గ్రామ సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక సాధారణ విషయం కాదని స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. వందేమాతరం విషయంలో రాజకీయ లబ్ధి కోసం ప్రధాని చవకబారు మాటలు మాట్లాడుతున్నారని ప్రియాంక గాంధీ చరిత్రను మరోసారి గుర్తు చేశారన్నారు. వందేమాతరం ఆచరించింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ఈవీఎం కాంగ్రెస్ హయంలో ప్రవేశ పెట్టినప్పటికీ ట్యాంపరింగ్ మాత్రం బీజేపీ హయాంలో ఓట్ చోరీ 100 శాతం జరుగుతుందని ఆరోపించారు. నెహ్రూ విజన్ వల్లే నేడు దేశం ఈ స్థితిలో ఉందని చెప్పారు.

## సైబర్ మోసాలపై ఆర్బీఐ హెచ్చరిక



మొదటి పేజీ తరువాయి

ఉంటే ఆ ఖాతాలను యాక్టివేట్ చేసుకుని అందులోని డబ్బు పొందవచ్చని తెలిపింది. దీని కోసం https://udgam.rbi.org..in అధికారిక ఆర్బీఐ వెబ్ సైట్ లోకి వెళ్ళి తమ వివరాలను నమోదు చేసుకుని వాటిని పొందవచ్చని ఆర్బీఐ అధికారులు మెసేజ్ ల ను ఖాతాదారులకు పంపిస్తుంది. అయితే దీనిని సైబర్ నేరగాళ్లు అవకాశంగా చేసుకుని వారు కూడా ఆర్బీఐ పోలిన మెసేజ్ లను ఫేక్ గా రూపొందించి వాటిని పంపించి మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీసీఎస్ సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు హెచ్చరిస్తున్నారు.

**వీటిని పాటించి అప్రమత్తంగా ఉండండి**

ఆర్బీఐ లింక్ లు పంపించి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతాల సమాచారం అడగదు.

ఆర్బీఐ అంటూ మీకు ఏమైనా మెసేజ్ లు వస్తే వాటిని క్లిక్ చేయకండి. ముందుగా వాటిని సరి చూసుకోండి. లేదా దగ్గర లోని బ్యాంక్ కు వెళ్ళి తెలుసుకోండి.

గుర్తు తెలియని వ్యక్తులకు, సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రాం తదితర వాటిల్లో మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఓటీపీ పిన్ నెంబర్లను చెప్పొద్దు.


అనుమానస్పద లింక్ లను అసలు టచ్ చేయొద్దు.

ఆర్ బీ ఐ కి సంబంధించిన ఇంకా ఏమైనా సమాచారం కావాలంటే ఒరిజినల్ వెబ్ సైట్ https://www.rbi.org.inలో తెలుసుకోవాలి.

సైబర్ మోసానికి గురయ్యామని అనుమానం ఉంటే వెంటనే 1930 కు కాల్ చేయాలని సైబర్ క్రైం పోలీసులు సూచిస్తున్నారు.

## గ్లోబల్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్

మొదటి పేజీ తరువాయి



తెలంగాణను కొల్లగొడుతున్న చోర్ అంటూ మండిపడ్డారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఓయూల వెనుక చీకటి ఒప్పందాలు జరిగాయని ఆరోపించారు. అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవని అన్నారు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి రేవంత్ రెడ్డి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అని ప్రశ్నించారు. అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? అని అడిగారు. ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ బ్లెయిర్, దువ్వూరి సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు.

# టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధం

## నేడు న్యూ ఛండీగడ్ వేదికగా రెండో టీ20

సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్దమైంది. న్యూ ఛండీగడ్ వేదికగా గురువారం రాత్రి 7.30 గంటలకు ప్రారంభమయ్యే రెండో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. కటక్ వేదికగా జరిగిన తొలి టీ20లో టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటి 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. రెండో టీ20లోనూ అదే జోరును కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు చెత్త బ్యాటింగ్‌తో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సౌతాఫ్రికా.. రెండో టీ20లోనైనా గట్టి పోటీనివ్వాలనే పట్టుదలతో ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి టీ20 విజయంతో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. గాయం నుంచి కోలుకొని బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు. వన్డే, టెస్ట్‌ల్లో సత్తా చాటుతున్న గిల్.. టీ20ల్లో మాత్రం ఆశించిన రీతిలో రాణించలేకపోతున్నాడు. తొలి మ్యాచ్‌లో 4 పరుగులే చేసి వెనుదిరిగాడు.రెండో టీ20లోనైనా అతను సత్తా చాటాలి. లేదంటే అతనిపై విమర్శలు ఎక్కువవుతాయి. ఫస్ట్ డౌన్‌లో ఆడిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా తీవ్రంగా నిరాశపర్చాడు. ఈ ఏడాది సూర్య ఒక్క మ్యాచ్‌లో కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. గత 15 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ లేదు. కనీసం రెండో టీ20లోనైనా సూర్య సత్తా చాటాలి. తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబేలు కూడా బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. తొలి టీ20లో హార్దిక్ పాండ్యా మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. అతను అదే జోరు కొనసాగించాల్సి ఉంది. చివర్లో తనదైన శైలిలో ఫినిష్ ఇచ్చేందుకు జితేష్ సిద్దంగా ఉన్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తీకి తిరుగులేదు.జస్ప్రీత్ బుమ్రా,



అర్ష్‌దీప్ సింగ్‌లు కూడా సత్తా చాటుతున్నారు. ఈ క్రమంలోనే తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం కనిపించడం లేదు. దాంతో హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లకు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది.

**భారత్ తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ/సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్

**భారత టీ20 టీమ్**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.



# రెండో స్థానానికి విరాట్ కోహ్లీ

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా రిలీజ్ చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండో స్థానానికి దూసుకెళ్లాడు. రీసెంట్‌గా సౌతాఫ్రికా సిరీస్‌లో సత్తా చాటడంతో విరాట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం అతడు 773 రేటింగ్స్‌తో రెండో స్థానంలో ఉన్నాడు. భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. అతడు 781 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్‌లో టాప్ - 2 స్థానాల్లో టీమ్‌ఇండియా బ్యాటర్లే ఉండడం విశేషం.టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేసిన భారత సీనియర్ బ్యాటర్లు కోహిత్, విరాట్ వన్డేల్లోనే కొనసాగుతున్నారు. 2027 వరల్డ్‌కప్‌లో ఆడడమే లక్ష్యాంగా పెట్టుకున్న ఈ ఇద్దరు స్టార్లు ప్రస్తుతం అత్యుత్తమ ఫామ్ కనబరుస్తున్నారు. టీమ్‌ఇండియా ఆడిన గత రెండు సిరీస్‌ల్లో ఈ ఇద్దరే టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆక్టోబర్‌లో ఆసీస్ సిరీస్‌లో రోహిత్ శర్మ, ఇటీవల ముగిసిన సౌతాఫ్రికా సిరీస్‌లో విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' లుగా నిలిచారు. దీంతో లేటెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ 2 స్థానాల్లో కొనసాగుతున్నారు.అక్టోబర్ నెలలో ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ ఆకట్టుకున్నాడు. దాదాపు ఏడు నెలల తర్వాత ఈ సిరీస్‌తోనే ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా, తర్వాత రెండు వన్డేల్లోనూ హిట్‌మ్యాన్ తనదైన ఆటలో అలరించాడు. అడిలైడ్‌లో 73 పరుగులతో ఆకట్టుకున్న రోహిత్, సిడ్నీ వన్డేలో (121పరుగులు ) సెంచరీతో అదరగొట్టాడు. మొత్తం సిరీస్‌లో 202 పరుగులు బాదాడు.ఇటీవల ముగిసిన సౌతాఫ్రికా సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. మూడు మ్యాచ్‌ల్లోనూ రాణించాడు. ఇందులో 2 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ ఉండడం విశేషం. 151 యావరేజ్‌తో విరాట్ 302 పరుగులు చేశాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. వన్డే కెరీర్‌లో విరాట్‌కు ఇది 12వ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్. ఈ క్రమంలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (11)ను అధిగమించాడు. ఈ లిస్ట్‌లో సచిన్ తెందూల్కర్ (15) తర్వాతి స్థానంలో కొనసాగుతున్నాడు.ఇక బౌలింగ్ విభాగంలో స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 655 రేటింగ్ పాయింట్లతో కుల్దీప్ వన్డే బౌలింగ్ ర్యాకింగ్స్‌లో ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. 710 రేటింగ్స్‌తో అఫ్గానిస్థాన్ బౌలర్ రషీద్ ఖాన్ టాప్‌లో ఉండగా, ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ (670 రేటింగ్స్) రెండో ప్లేస్?లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో అఫ్గాన్ క్రికెటర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ (334 రేటింగ్స్) టాప్‌లో ఉన్నాడు.



# మహికా శర్మ వల్లే నేను రాణించాను

## టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా

తన ప్రియురాలు మహికా శర్మ వల్లే సౌతాఫ్రికాతో తొలి టీ20లో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చానని టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 101 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. 176 పరుగుల లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 74 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. బౌలింగ్‌లోనూ ఒక వికెట్ తీసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. టాపార్డర్, మిడిలార్డర్ విఫలమైన వేళ అద్భుత బ్యాటింగ్‌తో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఈ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నాడు.ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న హార్దిక్ పాండ్యా.. సానుకూల దృక్పథమే తనను తిరిగి మైదానంలో అడుగు పెట్టేలా చేసిందని తెలిపాడు. 'గాయం తర్వాత నేను మరింత దృఢంగా తిరిగి వచ్చాను. గాయాలు మనల్ని మానసికంగా పరీక్షిస్తాయి. బలంగా నిలబడటం వల్లే నాలో మరింత ఆత్మవిశ్వాసం పెరిగింది. నా మీద నాకు చాలా నమ్మకం ఉంది. నిజానికి మనల్ని మనం కచ్చితంగా నమ్మాలి. మనమీద మనకే విశ్వాసం లేనప్పుడు ఇతరులు మనల్ని ఎలా నమ్ముతారు. మైదానంలో దిగిన ప్రతీ క్షణాన్ని, ఆటను ఆస్వాదించాలనుకున్నా. జనాలను ఆకట్టుకునేలా ఆడాలనుకోవడమే నాకు అసలైన ప్రేరణ. అలాగే నేను రాణించడానికి నా ప్రియురాలు కూడా ఓ కారణం. ఆమె నా జీవితంలోకి వచ్చిన తర్వాత చాలా మంచి జరిగింది.'అని హార్దిక్ పాండ్యా తన ప్రియురాలు మహికా శర్మ గురించి చెప్పుకొచ్చాడు.ముంబైలో కొందరు ఫొటోగ్రాఫర్లు మహికా శర్మను అసభ్యంగా ఫొటోలు తీయడంపై హార్దిక్ పాండ్యా ఆగ్రహం వ్యక్తం చేశాడు. మహిళలకు కనీస గౌరవం ఇవ్వాలని , ప్రతీ ఒక్కరికీ హద్దులుంటాయని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. మహికా శర్మ లోదుస్తులు కనిపించేలా ఫొటోలు, వీడియోలు తీయగా.. అవి నెట్టింట వైరల్‌గా మారాయి.



# గౌతమ్ గంభీర్‌పై షాహిద్ అఫ్రిది ఫైర్!

భారత క్రికెట్ జట్టులో వెటరన్ ఆటగాళ్ల కొనసాగింపుపై చర్చ జరుగుతున్న సమయంలో పాక్ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సిరీస్‌లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల అద్భుత ప్రదర్శన తర్వాత షాహిద్ అఫ్రిది వారిని 2027 ప్రపంచ కప్ వరకు జట్టులో కొనసాగించాలని గట్టిగా వాదించారు. ఈ నేపథ్యంలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. భారత వన్డే ప్రణాళికలకు ఈ ఇద్దరూ చాలా కీలకమని అభిప్రాయపడ్డారు.టీమిండియా ఈ ఇద్దరు దిగ్గజాలను తెలివిగా ఉపయోగించుకోవాలని అఫ్రిది సూచించారు. బలహీన జట్లతో ఆడేటప్పుడు వారికి విశ్రాంతి ఇచ్చి కీలక సిరీస్‌లలో వారిని ఆడించాలని చెప్పారు. "విరాట్, రోహిత్ భారత బ్యాటింగ్ లైనప్‌కు వెన్నెముక అనే వాస్తవాన్ని అంగీకరించాలి. ఇటీవల వన్డే సిరీస్‌లలో వారు ఆడిన తీరు చూస్తే, వారు 2027 ప్రపంచ కప్ వరకు సులభంగా ఆడగలరని నమ్మకంగా చెప్పవచ్చు. మీరు ఈ ఇద్దరు స్టార్స్‌ను రక్షించుకోవాలి. భారతదేశం ఒక బలహీనమైన జట్టుతో ఆడుతున్నప్పుడు, కొత్త ఆటగాళ్లను ప్రయత్నించి, విరాట్, రోహిత్‌లకు విశ్రాంతి ఇవ్వవచ్చు." అని అఫ్రిది వ్యాఖ్యానించారు.గత కొన్నేళ్లుగా అఫ్రిది, గౌతమ్ గంభీర్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ఆల్‌రౌండర్ భారత హెడ్ కోచ్‌ను విమర్శించడానికి వెనుకాడలేదు. గంభీర్ సారథ్యంలో టీమిండియా మిశ్రమ ఫలితాలను చవిచూసింది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌ను గెలిచినప్పటికీ, టెస్టుల్లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మరియు దక్షిణాఫ్రికా చేతుల్లో ఓటమిని ఎదుర్కొంది. "గౌతమ్ తన పదవీకాలాన్ని ప్రారంభించిన తీరు చూస్తే, తాను అనుకున్నది, తాను చెప్పింది మాత్రమే సరైనదని అతను భావించినట్లు అనిపించింది. కానీ కొంతకాలం తర్వాత, మీరు ఎల్లప్పుడూ సరైనవారు కారని నిరూపించబడింది." అని అఫ్రిది విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా అఫ్రిది వన్డేల్లో అత్యధిక సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టినందుకు రోహిత్ శర్మను అభినందించారు. ఐపీఎల్ 2009లో డెక్కన్ ఛార్జర్స్ తరపున రోహిత్‌తో కలిసి ఆడిన అఫ్రిది, అప్పుడే రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌లో పెద్ద స్టార్ అవుతాడని తనకు తెలుసునని చెప్పారు. "రికార్డులు బద్దలు కొట్టడానికే ఉంటాయి, ఈ రికార్డు కూడా ఇప్పుడు మెరుగుపడింది. నేను ఎప్పుడూ ఇష్టపడే ఆటగాడు ఈ రికార్డును బద్దలు కొట్టినందుకు నేను సంతోషిస్తున్నాను." అని షాహిద్ అఫ్రిది పేర్కొన్నారు.

# ఆర్‌సీబీ షార్ట్‌లిస్ట్ సిద్ధం



డిఫెండింగ్ ఛాంపియన్‌లైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, జోష్ హాజిల్‌వుడ్, కెప్టెన్ రజత్ పాటిదార్ వంటి స్టార్లతో కూడిన 17 మంది ఆటగాళ్ల స్థిరమైన కోర్‌తో ఇండియన్ ప్రీమియర్ లీగ్  మినీ-వేలంలోకి ప్రవేశిస్తోంది. ఛాంపియన్‌షిప్ హోదాను కాపాడుకోవడానికి చిన్నపాటి, నిర్దిష్టమైన ఖాళీలను భర్తీ చేయడమే వ్యూహంగా వేలంలోకి దిగనుంది. విదేశీ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, పేసర్ లుంగి ఎన్‌గిడిల విడుదలతో ఏర్పడిన ఎనిమిది ఖాళీలను (రెండు విదేశీ స్థానాలతో సహా) భర్తీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రూ. 16.40 కోట్లను ఖర్చు చేయనుంది. జోష్ హాజిల్‌వుడ్, నువాన్ తుషారాలతో పేస్ ఎటాక్‌లో డెప్త్ ఉన్నప్పటికీ, హాజిల్‌వుడ్ పనిభారం నిర్వహణ, తుషారాకు తగినంత అనుభవం లేకపోవడం వల్ల, వారితో భాగస్వామిగా ఉండటానికి లేదా రొటేట్ చేయడానికి అధిక ప్రభావం చూపే, ప్రపంచ స్థాయి పేస్ బౌలర్ అవసరం. ఇది అత్యంత కీలకమైన విదేశీ ప్లేయర్ అవసరాన్ని సూచిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేసిన అన్రిచ్ నోర్జే ఇందుకు సరిగ్గా సరిపోతాడు. అతను పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో 145ం కిమీ/గం వేగంతోపాటు దూకుడును అందిస్తాడు. ఇది బెంగళూరులోని ఫ్లాట్ పిచ్‌లపై విలువైన ఆస్తిగా మారనుంది. దక్షిణాఫ్రికాకు చెందిన మరో ఆప్షన్ గెరాల్డ్ కోయెట్జీ (గుజరాత్ విడుదల చేసింది). అతను హాజిల్‌వుడ్‌కు దీర్ఘకాలిక బ్యాకప్‌గా పనిచేయడానికి విలువైన ఎంపిక. డెత్ ఓవర్లలో స్పెషలిస్ట్‌గా నిరూపించుకున్న ముస్తాఫిజుర్ రెహమాన్ ను తిరిగి తీసుకురావాలని కూడా భావించవచ్చు. టాప్-ఆర్డర్ పటిష్టంగా ఉంది. కానీ ఫ్రాంచైజీకి స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని, మిడిల్ ఆర్డర్‌లో గేమ్‌లను ముగించగల నాణ్యమైన భారతీయ బ్యాటర్ అవసరం. పరిమిత విదేశీ స్లాట్‌లతో సౌలభ్యాన్ని అనుమతించడానికి ఇది కీలక దృష్టిగా మిగిలిపోయింది. వెంకటేష్ అయ్యర్ వారి ప్రధాన లక్ష్యం. అతను ఎడమచేతి వాటం పవర్, 3 లేదా 4వ స్థానంలో బ్యాటింగ్ చేసే సామర్థ్యం, ఉపయోగకరమైన పేస్ బౌలింగ్‌ను అందిస్తాడు. మరింత వాస్తవిక, బడ్జెట్‌కు అనుకూలమైన లక్ష్యం మహిపాల్ లోమ్రోర్. అతను మిడిల్ ఆర్డర్‌తోపాటు లెగ్-స్పిన్‌ను సంధించగల ఎడమచేతి వాటం భారతీయ ఆల్ రౌండర్. ఫ్రాంచైజీ పృథ్వీ షా వైపు కూడా చూడవచ్చు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మల స్పిన్ ద్వయాన్ని అట్టిపెట్టుకున్నప్పటికీ, 2025లో  నిజమైన, అధిక ప్రభావం చూపే వికెట్లు తీసే స్పిన్నర్ లేరు. దీనిని పరిష్కరించడానికి, వారు ఎలైట్ (అత్యుత్తమ) ఆప్షన్ కోసం ప్రయత్నిస్తారని భావిస్తున్నారు. రవి బిష్ణోయ్మి డిల్ ఓవర్లలో వికెట్లు తీసే ముప్పును ఎక్కువగా కలిగి ఉంటాడు. ఇది జట్టుకు భారీ అప్‌గ్రేడ్ అవుతుంది. వనిందు హసరంగా  తో పునఃకలయిక కూడా సాధ్యమే. లియామ్ లివింగ్‌స్టోన్ విడుదలతో ఒక బహుముఖ విదేశీ బ్యాటింగ్ ఆల్ రౌండర్ కోసం చిన్న ఖాళీని మిగిల్చింది. మైఖేల్ బ్రేస్‌వెల్ ఈ అవసరానికి సరిగ్గా సరిపోతాడు. అతను మిడిల్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటింగ్, పొదుపుగా ఉండే ఆఫ్-స్పిన్‌ను అందిస్తాడు. దీని వలన అతను కృనాల్ పాండ్యాకు అనుబంధంగా ఉండటానికి అనువైన రొటేషనల్ ప్లేయర్‌గా మారుతాడు.

## వారణాసిలో యుగయుగాల చరిత్ర

### ఐదు అవతారాల్లో కనిపించనున్న మహేశ్


సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమా చరిత్రలోనే రికార్డు స్థాయి బ్జడెట్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌ను గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరవేయాలనే లక్ష్యంతో రాజమౌళి ప్రతి ప్రమోషన్‌ను అత్యున్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే వారణాసికి సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది.చిత్రంలో మహేష్ ఏకంగా ఐదు అవతారాల్లో కనిపించబోతున్నాడని అంటున్నారు. సినిమాలో చాలా యుగాలు చూపించబోతున్న నేపథ్యంలో యుగానికి ఓ అవతారంలో మహేష్ కనిపిస్తాడా అని ముచ్చటించుకుంటున్నారు. గెటప్స్ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే . రాజమౌళి అయితే వీటిని ఇప్పట్లో రివీల్ చేసే అవకాశం అసలు లేదు. వారణాసిలో మహేష్ రెండు లుక్స్ లో కనిపించబోతున్నారనే క్లారిటీ ఇప్పటికే ఉంది. రుద్ర అనే పాత్రతో పాటు రాముడిగా కనిపించి మహేష్ అలరించనున్నాడు.ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో వెలుగుచూసిన కొన్ని ఫోటోలు భారీ హంగామా సృష్టించాయి. లాస్ వెగాస్‌లోని ప్రపంచ ప్రసిద్ధ స్పియర్ బాల్‌పై 'వారణాసి' గ్లింప్స్ ప్రదర్శించారన్న న్యూస్ విపరీతంగా వైరల్ అయింది. స్పియర్ బాల్‌పై మహేష్ బాబు విజువల్స్ తిరుగుతున్నట్లు కనిపించే ఆ ఫోటోలు నెట్టింట్లో వేగంగా స్ప్రెడ్ కావడంతో అందరు నిజమేనని నమ్మారు. కాని వాస్తవానికి అవి అసలు నిజం కావని తర్వాత తేలింది. ఆ ఫుటేజ్, ఫోటోలు అన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవి మాత్రమే అని పరిశీలనలో బయటపడింది. దీంతో చాలామంది అభిమానులు, నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్పియర్ బాల్‌పై ప్రమోషన్ చేయడం అసాధ్యమేమి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లు, సినిమాలు అక్కడ తమ కంటెంట్‌ను ప్రదర్శిస్తున్న దృష్ట్యా, సరైన మొత్తాన్ని చెల్లిస్తే 'వారణాసి' టీమ్ కూడా భవిష్యత్తులో అలాంటి గ్లోబల్ ప్రమోషన్ చేయవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.



## అఖండ-2 విడుదలతో పలు సినిమాలు వాయిదా



టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్‌లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' 12 నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ప్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్‌ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్‌లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్‌మస్ సీజన్‌లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్‌కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్‌లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల-సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్దార్థ్' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్‌కి సిద్ధమైంది.ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్‌లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. బాలయ్య-బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన నేపథ్యంతో ఈ సినిమా పై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే వారం ఆలస్యంగా వస్తున్న అఖండ 2 ఈ భారీ హైప్‌ను నిలబెట్టుకుంటుందా? బాక్సాఫీస్ వద్ద అదే స్థాయి తాండవం చేస్తుందా? అన్నది మరో 24గంటల్లోనే తేలనుంది.




## త్రివిక్రమ్-వెంటకటేశ్ కాంబో

### ఆదర్శ కుటుంబం టైటిల్ ఖరారు

త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం -3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.

## సినిమా నిర్మాణం ఎవరి ఇష్టం వారిదే

### అన్నగారు ప్రచార కార్యక్రమంలో కార్తీ



సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు' నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించగా, డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా కార్తి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. 'నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీకి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది' అని వెల్లడించారు.



## 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' రెండో సీజన్ రెడీ

భారత స్వాతంత్ర్య పోరాటం, దేశ విభజన నాటి చారిత్రక ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిన ప్రముఖ వెబ్ సిరీస్ 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' తన రెండో సీజన్‌తో రాబోతుంది. నిఖిల్ అద్వానీ దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ ప్రముఖ రచయితలు డొమినిక్ లాపియర్, లారీ కాలిన్స్ రాసిన ప్రసిద్ధ పుస్తకం 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' ఆధారంగా రాబోతుంది. తాజాగా ఈ దీనికి సంబంధించిన ట్రైలర్‌తో పాటు స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం విడుదల చేసింది. రెండో సీజన్‌ని జనవరి 9 నుంచి ప్రముఖ ఓటీటీ సోనిలివ్ వేదికగా స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రెండో సీజన్ ట్రైలర్ చూస్తుంటే.. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే దేశంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలను ఈ సిరీస్ ప్రస్తావించనుంది. స్వాతంత్ర్యానంతరం భారత్ ఎదుర్కొన్న పెను సవాళ్లు, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడానికి జరిగిన భారీ పోరాటంపై దృష్టి సారించింది. ముఖ్యంగా, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహానాయకులు అప్పటికింకా భారతదేశంలో భాగంగా లేని రాచరిక సంస్థానాలను ఏ విధంగా విలీనం చేశారు. అలాగే కీలకమైన కలకత్తాను పాకిస్థాన్‌లో కలపకుండా ఎలా అడ్డుకున్నారు. చారిత్రక నగరం అయిన లాహోర్‌ని ఎలా వదులుకున్నారు అనేది ఇందులో ఆసక్తికరంగా సాగింది. మొదటి సీజన్ భారీ విజయం అందుకున్న నేపథ్యంలో దేశ నిర్మాణంలో మన నాయకులు పడిన శ్రమను తెలుసుకోవాలనుకునే చరిత్ర అభిమానుల్లో సీజన్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463